# పత్రికా ప్రకటన

25.09.2018

వైట్ ట్యాపింగ్ రోడ్ల నిర్మాణంలో సనత్‌నగర్ నియోజకవర్గం ఒక మైలురాయిగా నిలుస్తుందని రాష్ట్ర పశుసంవర్థక, మత్స్య, పాడిపరిశ్రమల అభివృద్ధి మరియు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి శ్రీ తలసాని శ్రీనివాసయాదవ్ వెల్లడించారు. సనత్‌నగర్ డివిజన్‌లోని ఫతేనగర్ ఫ్లైఓవర్ నుండి అమీర్‌పేట కనకదుర్గమ్మ ఆలయం వరకు 12 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించనున్న వైట్ ట్యాపింగ్ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం మంత్రి శ్రీనివాసయాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొట్టమొదటగా సనత్‌నగర్ నియోజకవర్గంలో 70 కోట్ల రూపాయల ఖర్చుతో మూడు వైట్ ట్యాపింగ్ రోడ్ల నిర్మాణాన్ని చేపట్టినట్లు వివరించారు. మినిస్టర్ రోడ్డులో 50 శాతం పనులు పూర్తయ్యాయని, గ్రీన్‌పార్క్ హోటల్ నుండి అమీర్‌పేట చౌరస్తా రోడ్డు నిర్మాణ పనులు త్వరలో ప్రారంభించడం జరుగుతుందని ఆయన తెలిపారు. నిత్యం ఎంతో రద్దీగా ఉండే కనకదుర్గమ్మ ఆలయం నుండి ఫతేనగర్ ఫ్లైఓవర్ రోడ్డు వైట్ ట్యాపింగ్ రోడ్డు నిర్మాణం పూర్తయితే వాహనదారులకు, ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. రోడ్డు నిర్మాణంలో భాగంగా విద్యుత్‌స్థంభాల తొలగింపులో అండర్‌గ్రౌండ్ విద్యుత్ కేబుల్ ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను మంత్రి ఆదేశించారు. రోడ్డు విస్తరణలో భాగంగా గ్రేవ్‌యార్డు ప్రహరీని కొంత వెనుకకు జరిపేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రధాన రహదారులే కాకుండా నియోజకవర్గంలోని అంతర్గత రహదారుల అభివృద్ధిపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు మంత్రి శ్రీనివాసయాదవ్ వివరించారు. ఈ కార్యక్రమంలో సనత్‌నగర్, అమీర్‌పేట కార్పోరేటర్లు కొలన్ లక్ష్మి, నామన శేషుకుమారి, హెచ్ఆర్‌డి ప్రాజెక్ట్స్ సిఈ మోహన్‌నాయక్, ఎస్ఈ రహమాల్, ఈఈ భీముడు, డిఎంసి సత్యనారాయణ, ఎస్ఈ మోహన్‌సింగ్, ఎలక్ట్రికల్ ఏడిఈ రాఘవేందర్‌రావు, వాటర్‌వర్క్స్ జిఎం ప్రభు, బాలానగర్, పంజాగుట్ట ట్రాఫిక్ ఏసిపి లు వినోద్‌కుమార్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.